# మనిషి మనసు

= రచన : శ్రీ అడపా రామకృష్ణ =

**తూ**ర్పు కనుమల్లో సూర్య భగవాను డుదయిస్తున్నాడు.

జైలు తలుపులు తెరచుకున్నాయి. కటకటాలో నుండి దీనంగా కన్పిస్తున్న వెంకట్రావు ముఖంలో ఆనందం వెల్లివిరిసింది.

గతించిన మూడేళ్ల చీకటి బ్రతుకులో పడ్డ బాధ లన్నీ మరచి జైలు దుస్తులు విడిచి, నలిగి మాసిపోయిన దుస్తులు ధరించి బయట పడ్డాడు.

విశాలముగా విస్తరించియున్న కిరణ జాల సమూహాన్ని జూచి భారంగా కళ్ళు నులుముకున్నాడు.

కోయిలలు జంటల జంటలుగా కిలకిలా రావములు చేస్తూ యెగురుతున్నాయి.

చల్లని హేమంత గాలులకు చెట్లన్నీ తలలూపుతున్నాయి.

ప్రకృతి పరవశత్వాన్ని చూచి బరువుగా నిట్టూర్చి ముందుకు కదిలాడు. చుట్టూ తుప్పలు దట్టమైన పొదల మధ్య ఒక పాడుపడ్డబావి కనులకు అస్పష్టముగా గోచరించింది.

లేని దాహం పుట్టుకొచ్చింది. మెల్లగా బావి దగ్గరకు వెళ్ళాడు అంతలో ఆ దారినిపోయే ఒకావిడ వెంకట్రావుని అనుమానాస్పదముగా పిలిచింది,

వెనక్కు తిరిగాడు.

చూపులు తీక్షణంగా వున్నాయి. ఇరు హృదయాలు ...కో స్పందిస్తున్నాయి.

... నాన్నా అంటూ పరుగునవచ్చి ...యంపై వాలింది.

... యేడుస్తూ అంది – నాన – ... నీరు త్రాగకూడదు నాన్న. ఆ నీచుడు ఇందులోనే పడి ప్రాణాలు వదులుకున్నాడు.

ఇది వినగానే వెంకట్రావు మనసు పరిపరివిధాలుగా పోతుంది, గతస్మృతులు జ్ఞప్తికొచ్చాయి గడపిన ఆ మూడేళ్ళు తన జీవితంలో వొక నూతనధ్యాయం.

అది ఒక చీకటి బ్రతుకు జీవితంలో యెప్పుడు మరచిపోలేని ఒక హృదయవిదాకరమైన గాథ.

× × × ×

ప్రేము కుర్చీలో చేరిగల పడి దినపత్రిక తిరుగవేస్తున్న వెంకట్రావుకు వెనుకనుండి యెవరో గొంతుక సవరించుకుంటు బాబుగారు! అన్నమాటలు విని పేపరు మడిచి వెనక్కు తిరిగాడు.

ఓహో రామయ్యా!

ఏమిటి సంగతి. అభిమానపూర్వకంగా అడిగాడు వెంకట్రావు,

ఏం లేదు బాబుగారు, అనునయంగా చేతులు జోడిస్తూ బాబుగారు అన్నాడు ఆశగా!

ఏమిటి రామయ్యా అలా సందేహిస్తున్నావు, అదే బాబు! మా సూరిగాడియ్యాలొత్తాడు.

సేతిలో సిల్లిగవ్వలేదు బాబు, నసుగుతూ అన్నాడు

ఊ! అంటూ నిశితలగా రామయ్యా ముఖంలోకి చూచాడు వెంకట్రావు.

వెంటనే రామయ్యా ముఖాన్ని క్రిందికిదించుకుంటూ పైసికావలుంటాయికదు బాబు.

సరేలే. ఇంతకీ ఐదో పదో యిమ్మంటావ్. అంతేనా!

ఆ! అంతేబాబు. అంటూ చేతులు కట్టుకున్నాడు.

ఇరవైయేళ్ళ చక్కని చుక్క శారదను పిలిచి చెప్పాడు.

శారద ఒక్కగానొక్క కూతురు కావటంచేత తన పంచ ప్రాణాలు ఆమె మీదనే పెట్టుకున్నాడు.

శారద పుట్టిన మరుక్షణమె విధి వక్రించి తల్లి స్వర్గసీమ లందుకొంది, చిన్ననాటినుండి తండ్రి ఆదరణ అమరాగాలలోనే పెరుగుతోంది. మాతృప్రేమ కన్నా మిన్నగా పితృవాత్సల్యాన్నీ పొందింది, శారద.

శారద పదిరూపాయల నోటొకటి తెచ్చి రా... చేతిలో నుంచింది.

రామయ్యా నోటు నెంతో ఆప్యాయంగా అ... ...చాలన్నట్టె ఆశాపూరితమైన కళ్లతో చూ... ...నమస్కారం చేసి వెళ్ళ...

రామయ్యా ఇరవై అయిదేళ్ళ పడుచువాడు. బలిష్టమైన అవయవములలో కండలు తిరిగినవాడు. రామయ్య మనస్తత్వం చాలా విచిత్రమైంది. మంచి వాళ్ళదగ్గర తనమరిచిని పాయలపై పరుస్తాడు. తన కన్యాయం తలపెట్టినవారికి అతడంతటి చెడ్డవాడు లేడనిపించుకుంటాడు. ప్రాణాలతో చెలగాట మాడే రకం.

శారద చిన్న అందమైన చిరునవ్వుతో తన తండ్రి కళ్ళలో నున్న అభిమానాన్ని. అమాయకత్వాన్ని చూస్తూ నవ్వింది.

నాన్నా! రామయ్య చాలా మంచి మనసున్నవాడు. నమ్మకస్తుడు కదూ.

అవునమ్మా మంచివాడే! మనిషిమీద మనిషికి నమ్మకం లేకపోతే మంచితన మెక్కడుందమ్మ గొడ్డుబారిపోదు. అనుభవ పూర్వకంగా అన్నాడు వెంకట్రావు.

మనిషీ___మనస్సు నీటిమూద ఆదారపడియున్న మంచితనం లోకంలో నశించిపోయింది. నాన్న ప్లీడరు వృత్తి చేస్తున్నా మీరింక గమనించలేక పోతున్నారు. మంచితనంవల్ల యెవ్వరినీ జయించలేము. అలాగునని మంటగల్పకోకూడదు. ఆత్మ విశ్వాసాన్ని కోల్పకుండా తనకున్న స్తోమత్తును నిలుపుకుంటు అధికారాన్ని ఛెలాయించాలి - అప్పుడే మనం నల్గురిలో నిలబడగల శక్తి సంపాదించగలం అంది శారద.

అవునమ్మా శారద నువ్వన్నది నిజమే యిన్నేళ్ళు నిండాయి కాని నా ముద్దులపట్టికి యింతనుభవముందని తెల్సుకో లేకపోయాము. సీరసంగా పల్కాడు వెంకట్రావు.

× × × +

అరుణ కిరణాలు తమోషుయ తాపాన్ని తన జ్వాలలచే దగ్ధం చేస్తున్నాయి.

దట్టముగా అలుముకొన్న పొగమంచు నిశిలో అలసిపోయినట్లె మంచు బిందువులు నేలపై పడి యింకిపోతున్నాయి.

...క్క మీదనుండి లేవబోతున్న వెంకట్రావు గాకిరి గారా...లుపులు చప్పుడుచెస్తున్నట్లె వినిపించింది. వెంటనే లేచి తలుపులు తెరిచాడు మసకగా మన్నమః ...కొండా... తుడుచుకుం... ...గూ అంటూండగ్గా ...

రామయ్యా బోరుమంటూ యేడుస్తూ బాబూ! అని అరుస్తూ చేతులతో తలను కొట్టుకున్నాడు.

క్షణం తరువాత ఆ వచ్చింది రామయ్యాని గుర్తుపట్టాడు వెంకట్రావు.

ముఖమంతా నిరాశపూరితమైయ్యింది. నీలినీడలు. విషాదఛాయలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. తనకు తప్పా ప్రపంచానికి చెప్పుకోలేని ఘోరమైన దుఃఖాన్ననుభవిస్తున్నాడు.

కళ్ళలో కన్నీరు నింపుకుంటూ నిలువునా దహించుపోతున్నాడు. అంతటి దుఃఖపూరితమైన సంఘట నేమిటో గుర్తించలేక, ఊరడించలేక సతమతమాతూ సానుభూతి గూడ చూపుట కవకాశం లేని పరిస్థితులలో చిక్కుకున్నాడు.

ఓదార్చలేక పోతున్నాడు, అతని కను కొలకుల నుండి జారుతున్న కన్నీటి చుక్కలకు భూమికంపించి అగ్నితుంపరులు - చెలరేగుతున్నట్లుంది.

మెల్లగా రామయ్య భుజాన్ని తట్టి అతని కళ్ళనుండి స్రవింపచున్న కన్నీటికి హేతువేమిటో తెలుసుకోవాలని ఆరాటపడుతున్నాడు వెంకట్రావు.

అద్యంతాలు లేని ఆవేదన పరకాష్ఠ నందుకొన్నది. పెల్లుబిక్కిన దుఃఖంతో శబ్దరహితుడై పెదవులు మగితేగా మూగగా కదులుతున్నాయి.

వెంకట్రావుగారి హృదయం యేదో అర్థం కాని భయంతో అదిరినట్లయింది.

రామయ్యా! యేమిటయ్యింది, ఏం జరిగిందో త్వరగా చెప్పు? వెంకట్రావు తన ఆతృతను బాధగా వెల్లడించుకున్నాడు.

రామయ్య దుఃఖాన్ని దిగమ్రింగుకుంటూ బాబూ... నిన్న మా.....తమ్ముడు....తప్పతాగి....మైకంలో వచ్చి ఇంట్లోనున్న ఆడిపెళ్ళాన్ని కట్టేసి తెగ కొట్టేశాడు, అది ఊపిరాడక గిలగిలా తన్నుకొని స్పృహతప్పి పడిపోనాది. ఈ తెల్లారిగట్ల నూత్తే ఒళ్ళు సల్లబడ్డది బాబో!

అరె! యెంత ఘోరం జరిగింది. ఆశ్చరాకతుల్యాంలిబుచ్చాడు వెంకట్రావు. ...వెతీపూ

ఉద్రేకంతో మొద్దుబారిన ఆడిగ... యేది సెడ్డో తెల్సుకోలేక ...రేవా... ...

సచ్చిపాదించినట్టు యిప్పుడా కేసు ఈడి ప్రాణాలమీద కొత్తాది. బాబూ దీనికి మీరేదారి, దీని పరియవసానం మీరే బాబూ! ఈ కేసు నెట్టాగైనా తప్పేటట్లు నూడాలీ. నా మంచికోరేవారు మీరు తప్పా నా కింకెవ్వరున్నారు తండ్రీ అంటూ రోదిస్తూ ముందరకాళ్ళకు బంధం వేశాడు.

వెంకట్రావు హృదయంలో జడివాన చెలరేగింది. బలవంతంగా అదః పాతాళానికి తోస్తున్నట్లుంది.

హృదయంలో ఆశ సన్నగిల్లుతోంది, తను ప్లీడరు న్యాయానికి నిజానికి ధ్వజస్తంబము వంటిది, అన్యాయానికి అసత్యానికి అతీతంగా నిలిచి, అవనీతి పరుల అత్యాచారాన్ని అణగద్రొక్కి మనషుల మధ్య మమతను మంచిని కట్టు పెంపొందించి నీతికి నిజాయితీకి మనిషిగా నిలబడాలి.

రామయ్య శరణాగతుడు, ఇప్పుడు నేనేం చేయాలి? చిన్ననాటినుండి నా హస్తగతుడైన వాడిని, నా మంచి కోరే వాడిని నన్నే ఆత్మబంధువుగా నిలుపుకొని నీడ చూసుకుంటూ ఇప్పటివరకు జీవితాన్నంత నా కొరకే వెచ్చించిన రామయ్యకు బ్రతుకంతా కటిక చీకటిలో చిందరవందర అవుతుంటే నిర్వీణ్ణుడనై చూస్తూ చేతులు ముడుచుకోవాలా, చిన్ననాటి వాడి ప్రేమామరాగాలు నాలో ఈ నాటికి మసిగా మారిపోవాలా, ఒక నిండు జీవితం కాలచక్రంలో చిక్కుకొని చిత్రవధకు గురియౌతుంటే సదవకాశాన్ని వినియోగించుకొని సాటి మానవునిగా రక్షించలేనా?


'శ్రీ బాలసుబ్రమణ్యం'

B M F

పంపులు - మోటార్లు

శ్రేష్ఠమైన లోహాలతో, పనితనంలో అనుభవంగల నిపుణులచే తయారు చేస్తున్నాము.

: విశేషాంశాలు :

* స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచి నీళ్ళు.
* ఎక్కువ కాలం మన్నికకు నమ్మకమైనవి.
* నిశ్శబ్దంగా పరుగు
* శ్రేష్ఠమైన తయారీ.
* ఖర్చులో తక్కువ.



మా సామాను గ్యారంటి గలవి.

B M F మోటారులనే ఉపయోగించి అధికమైన లాభం పొందండి.

తయారుచేయువారు:—

బాలసుబ్రమణ్య ఫౌండరీ

పటేల్ రోడ్ (Phone No 24313) కోయంబత్తూరు.

ఆంధ్రప్రదేశ్ ఏజెంట్లు:—

అసోసియేటెడ్ ట్రేడర్స్ (దక్కన్) నెం:- 8570/2 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఎ. పి.)

అంతరాత్మ ఆవేశంతో యెదురు తిరిగిందా రక్షించ లేవు. అంతటిసమర్థతను నీవు పూనుకోలేవు, అన్యాయాలను అధర్మాలను అమాయక ప్రజలు గురియౌతుంటే, నగ్న సత్య హత్యానేరాల దారికి దీవు అడ్డు నిలువ కూడదు. సత్యాన్ని. నిజాన్ని నీవు మనిషిగా తోసి పుచ్చిననాడు దైవసన్నిధికి అనర్హుడవు. అంతేకాదు న్యాయచట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన నిన్ను యే సంఘం గౌరవిస్తుంది, ఏ సంఘం నీ చేష్టలను ఆదర్శాలను విలువనిచ్చి హర్షిస్తుంది. సమాజపు కట్టుబాట్లను త్రెంచి ఎదిరించగలవా? చివరకు మనసున్న మనిషిగా నైన మనుగడపై జీవించగలవా? క్షణబంగురమైన యశస్సును సంపాదించి మంచిని సాధించగలవా?

వెంకట్రావు హృదయంలో అలజడి రేగింది.

అడుగడుగున గుండెల్లో చేదు విషాన్ని పిండుతున్నట్లవుతుంది.

వ్యధార్త హృదయుడై బాధతో వడివడిగా నడచి గదిలోనికి వెళ్ళి తలుపులు బిగించుకున్నాడు.

వాతావరణములో మార్పులు జరుగుతున్నాయి. ప్రకృతి నూతన తేజముతో ప్రకాశిస్తున్నది.

× × × ×

ఆరోజు కోర్టంతా హడావుడిగా వుంది. సత్యాన్ని అసత్యముగా నిరూపించుటకు ఆ న్యాయ నిలయములో సంచరించుచున్న వెంకట్రావు హృదయం యెనలేని క్షోభకు గురియౌతుంది. ఒక ఆత్మీయుని రక్షించుటకు న్యాయస్థాన సమక్షంలోనే న్యాయాన్యాయాల, సత్యాసత్యాల మధ్య తీవ్రమైన ఘర్షణ ఏర్పడుతోంది.

వెంకట్రావు శరీరం గగుర్పొడుస్తోంది. రామయ్యను చూడగానే వెంకట్రావుకు తేళ్ళు, జెఱ్ఱులు ప్రాకినట్లనిపించింది.

రామయ్య నేత్రాలు దగ్గరగానున్న ఎఱ్ఱని నిప్పు కణాల్లా - యెరుపెక్కి - మెరుస్తున్నాయి.

ఆ కర్కశపు చూపులకు వెంకట్రావు నిలువునా దహించుకు పోసాగాడు.

విచారణ ముగిసింది.

నిజము జయించింది. న్యాయమేదానికి దోహద మిచ్చింది.

రామయ్య తమ్ముడి జీవితాన్ని నేరం అనే చీకటి ముసుగు కప్పివేసింది.

చీకటి జీవితాన్నే అనుభవించు అని హెచ్చరించి యావజ్జీవన కారాగార శిక్షకు జైలు తలుపులు తెరచుకొని ఆహ్వానించాయి.

నేరస్తుడు చట్టాన్ని చంపలేదు. వెంకట్రావు హృదయం కొంచెం తేలికపడింది.

రామయ్య ఆకలిగొన్న సింహంలా ముఖాన్ని చిట్లించుకొని వెంకట్రావు కెదురుగావచ్చి నిల్చున్నాడు.

వెంకట్రావు తన మనసులో దాగివున్న నిర్లిప్తమైన బాధను పైకి పెడుతు - పరిస్థితులు అనుకూలించలేదు రామయ్యా! అని పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు.


కథాంజలి

(మాస పత్రిక)

విడి ప్రతి ... 25 పై. లు

సంవత్సర చందా ... రూ. 4-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాతమ్స్, మరియు స్వదేశ మిత్రన్ బుక్ స్టాల్సులలోను దొరుకును.


